


# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 23490 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 65.120 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు500, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.790 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# పేదల ఇళ్లపై వైసీపీ రాబంధులు

- టెండర్ పక్రియ లేకుండానే రూ.6250 కోట్ల విలువైన ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టుల అప్పగింత
- కూటమి పాలనలోనూ ఆగని అక్రమార్జున
- జేఎస్ఆర్, రాకెట్రీ ఇన్ ఫ్రా అండ్ లాజిస్టిక్స్ తదితర కంపెనీలకు దోచిపెడుతున్న హౌసింగ్ శాఖ అధికారులు
- విజిలెన్స్ విచారణ జరుగుతున్నా ఆగని బిల్లుల చెల్లింపులు
- సెలవు దినాల్లోనూ రోజుకు రూ.60 లక్షలు బిల్లులు చెల్లిస్తూ జేఎస్ఆర్‌పై అభిమానం చాటుకుంటున్న అధికార గణం
- యధేచ్ఛగా బిల్లులచెల్లింపు జరుగుతుంటే హౌసింగ్ ఎండీ ఏం చేస్తున్నట్లు.. వైసీపీ పాలనలో జేఎండీగా వెలగబెట్టిన అధికారే ఇప్పుడు ఎండీ
- అక్రమాలకు పాల్పడి రెడ్ హ్యాండెడ్‌గా బుక్ అయిన డీఈలకు ఈఈ, పీడీలుగా, పీడీలకు సీఈలుగా ఉద్యోగోన్నతులా
- పేదలు పదికాలాల పాటు ఉండాల్సిన ఇళ్ల నిర్మాణంలో అవినీతిని సహించే ప్రసక్తే లేదు
- సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల సొత్తు రికవరీ చేయాలని సీఎం చంద్రబాబునాయుడిని కోరుతున్నా
- నెల్లూరులో మీడియాతో టీడీపీ సీనియర్ నాయకులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**నెల్లూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి రాష్ట్రంలో తొలి సారిగా పక్కా గృహ నిర్మాణ పథకాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. ఒక్కో యూనిట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తోంది. 2018 లోనే చంద్రబాబునాయుడు ఆ మొత్తాన్ని దళితులు, గిరిజనులకు రూ.2.30లక్షలకు పెంచారు. 2019 లో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అదనపు మొత్తాన్ని రద్దు చేసి కేవలం కేంద్ర నిధులు రూ.1.80 లక్షలకే పథకాన్ని పరిమితం చేశారు. ఇళ్ల నిర్మాణంలో మూడు విధానాలను తెరపైకి తెచ్చారు. సొంతంగా లబ్దిదారులు కట్టుకోవడం ఒకటి, మెటీరియల్ ప్రభుత్వం సరఫరా చేస్తే లబ్దిదారులు ఇల్లు కట్టుకోవడం రెండో విధానం, ఆప్షన్ 3లో నిరుపేదలకు కాంట్రాక్ట్‌తో కట్టించి అప్పగించారు. మూడో విధానమైన ఆప్షన్ 3లో ఇళ్లు కట్టుకోలేని వారిలో 90శాతం మంది గిరిజనులు, దళితులే ఆప్షన్-3లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ కుంభకోణం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 3,47,254 ఇళ్లను రూ.6250 కోట్లతో కాంట్రాక్టర్ల చేత కట్టించాలని వైసీపీ ప్రభుత్వం అప్పట్లో నిర్ణయించింది. నిబంధనల ప్రకారం రూ.5లక్షలకు పైబడిన కాంట్రాకుట్కుఉ టెండర్ పిలవాలి, అగ్రిమెంట్ రాసుకోవాలి, ఈఎండీ మార్గదర్శకాలు పాటించాలి. కానీ ఇవేమీ లేకుండా గంపగుత్తగా 3లక్షల 47వేల 254 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును వైసీపీ బినామీలైన 1042 మంది కాంట్రాక్టర్లకు సమర్పించారు. ఉదాహరణకు బోయిళ్ల జనార్ధన్‌రెడ్డికి చెందిన జేఎస్ఆర్ కనస్ట్రక్షన్స్‌కు ఎలాంటి అగ్రిమెంట్ లేకుండా రూ.1318 కోట్ల విలువైన 73255 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును వివిధ జిల్లాల్లో అప్పగించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేకు చెందిన రాక్రీట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ లాజిస్టిక్స్ కంపెనీకి రూ.907 కోట్ల విలువైన 50,309 ఇళ్ల నిర్మాణ బాధ్యతలను ఇచ్చారు. కేవలం ఈ రెండు కంపెనీలకే రూ.2,225 కోట్ల విలువైన కాంట్రాక్టును ఎలాంటి టెండర్ అగ్రిమెంటు లేకుండానే అప్పనంగా ఇచ్చేశారు. ఈ రెండు సంస్థలు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకపోయినా ఇప్పటికే రూ.1200 కోట్లకు పైగా చెల్లించేశారు. బోయళ్ల జనార్ధన్‌రెడ్డి నాలుగు ఏజెన్సీల పేరుతో 34,676 పూర్తి చేశారని అధికారులు చెబుతున్న ఇళ్లకు తలుపులు, కిటికీలు పెట్టలేదు. ఇంట్లో ఫ్లోరింగ్ చేయలేదు. అయినా బిలల్లుల చెల్లింపు జరుగుతోంది. జనార్ధన్‌రెడ్డి కంపెనీలకు ఇప్పటి వరకు రూ.951 కోట్లకు పైగా చెల్లించేశారు. నగదు రూపంలో రూ.666 కోట్లు, సిమెంట్‌కు రూ.110 కోట్లు, స్టీలుకు రూ.152 కోట్లు, ఇసుకకు రూ.3.60 కోట్లు చెల్లించేశారు. రాక్రీట్ కంపెనీదీ అదే పరిస్థితి. 50390 ఇళ్లకు గాను 2011 ఇళ్లను అసంపూర్తిగా కడితే వాటిని పూర్తయినట్లు చూపి ఇప్పటి వరకు రూ.338.62 కోట్లకు పైగా చెల్లించేశారు. బిల్లులు తీసుకుంటున్నా ఇళ్లు కట్టలేదని రాక్రీట్ కంపెనీని అధికారులు ప్రశ్నిస్తే తమకు, హౌసింగ్ శాఖకు సంబంధం లేదని, తమ మధ్య ఎలాంటి అగ్రిమెంటు లేదని కోర్టును ఆశ్రయించారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. స్టీలు కొనుగోలులోనూ భారీగా అక్రమాలు జరిగాయి. ఆప్షన్ 3 ఇళ్ల నిర్మాణం కోసం హౌసింగ్ శాఖ 1.97 లక్షల మెట్రిక్ టన్నుల స్టీలు కొనుగోలు చేసింది. మార్కెట్ ధరతో పోలిస్తే ఒక్కో టన్నుకు అదనంగా రూ.6వేలకు పైగా చెల్లించారు. ఉదాహరణకు నెల్లూరు తిరుమల టీఎంటీ కంపెనీ స్టీలు టన్ను రూ.57 వేలుగా ఉండగా, హౌసింగ్ అధికారులు రూ.65600 చొప్పున లబ్దిదారులకు సరఫరా చేస్తున్నారు.

మిగతా 2 పేజీలో

# పారదర్శకతతో రెవెన్యూ పాలనలో తహసీల్దారుల పాత్ర

- ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు
- హాజరైన పలువురు ముఖ్యమైన జిల్లా తాసిల్దార్లు
- ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ నెల్లూరు ఆధ్వర్యంలో సమావేశం




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** నెల్లూరు బారాషాహీద్ దర్గా ఎదురుగా ఉన్న నెల్లూరు క్లబ్ సమావేశ మందిరంలో జిల్లాలోని ముఖ్యమైన తాసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ పాల్గున్నారు ఈ కార్యక్రమంలో, తాసిల్దార్లు ఎదుర్కొంటున్న, పలు సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకొని రాగా రాష్ట్ర అధ్యక్షులు రెవెన్యూ శాఖలో జవాబుతారీ వేగమంతపైన మరియు పారదర్శకతతో కూడిన రెవెన్యూ పాలన గురించి సుదీర్ఘం గా వివరించడం జరిగింది. రెవెన్యూ శాఖలో కీలకమైన తహసిల్దార్లు ప్రజల హక్కుల పరిరక్షణకు, భూసంబంధిత రికార్డుల నిష్పక్షపాత నిర్వహణకు, పారదర్శకతతో, సేవా నిబద్ధతతో, అంకిత భావంతో ప్రజలకు సేవలందించేందుకు, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, విధుల పట్ల నిజాయితీతో, నిష్ఠతో పని చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి మద్దతు గా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని అందరు తహసిల్దారులతో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ నెల్లూరు నగరంలోని నెల్లూరు క్లబ్‌లోని సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో జవాబుదారీ, వేగవంతమైన మరియు పారదర్శకతతో కూడిన రెవెన్యూ పాలనలో తహసీల్దారుల పాత్ర" పై పూర్తి స్థాయి లో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా ప్రెసిడెంట్ అల్లం పాటి పెంచల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేనియల్ పీటర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మురళితో పాటు పలువురు తాసిల్దార్లు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆనంద్‌తో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి భేటి

- పెన్నా పొర్లు కట్టలు పటిష్టంగా ఏర్పాటు
- కనిగిరి రిజర్వాయర్ మట్టికట్ట, షట్టర్లు బలోపేతనికి చర్యలు
- సాగునీటి కాలువల మరమత్తులు
- షుగర్ ఫ్యాక్టరీ రైతులతో చర్చించి కోవూరు పారిశ్రామికాభివృద్ధికి సహకరించండి.
- మైపాడు వద్ద బకింగ్ హాం కెనాల్ సుందరీకరణలో ఉద్యానవన శాఖను భాగస్వామ్యం చేయండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పెన్నానది కరకట్టలు బలోపేతం చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జిల్లా కలెక్టర్ ఆనంద్ గారిని కోరారు. ఇప్పటికే సోమశిల జలాశయంలో 65 టిఎంసిల నీళ్ల చేరిన నేపథ్యంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గురువారం నెల్లూరు పరిధిలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆనంద్‌ను కలిసి ఆమె పలు విషయాలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కనిగిరి రిజర్వాయర్ మట్టికట్టను బలోపేతం చేయడంతో పాటు షట్టర్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే రానున్న రబీ సీజన్ నేపథ్యంలో సాగునీటి కాలువలకు మరమ్మతులు చేస్తే నీటి పారుదల సౌకర్యాలు మెరుగుపడతాయని ఆమె కలెక్టర్‌కు వివరించారు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు, రైతుల సమస్యలను కూడా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. రైతులకు సంబంధించి కేసుల విషయాలను కలెక్టర్‌తో చర్చించారు. దాంతో పాటు పి4 కార్యక్రమం కింద మైపాడు వద్ద చేపట్టిన బకింగ్ హమ్ కెనాల్ సుందరీకరణ పనులను ఉద్యాన శాఖ అధికారులు పర్యవేక్షించి కావాల్సిన మొక్కలు, పచ్చదనం కోసం తగిన చర్యలు తీసుకోవాల్సిన అంశాన్ని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రబీ ధాన్యం సేకరణ విషయంలో మిల్లర్లపై పౌర సరఫరాల శాఖ అధికారులు తగిన పర్యవేక్షణ చేసేలా సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తన దృష్టికి తెచ్చిన అంశాలపై పరిశీలించి రైతులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్‌తో భేటీలో రైతు నాయకులు విజయకృష్ణా రెడ్డి, లక్ష్మయ్య, సింగరి వీరరాఘవులు, పాకం వెంకయ్య, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుక్కెడు నీటి కోసం ఆక్రందన



**వింజమూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** మనిషి జీవించడానికి ముఖ్య అవసరమైన తాగునీరు అందక ఆక్రందనగా అలమటిస్తున్నారు చింతలపాలెం కాలనీ వాసులు. వారి మసకబారుతున్న జీవితాలు, వలసలు వెళ్తున్న కుటుంబాలు, పగలు, రాత్రి వారి జీవితాల్లో ఒకటిగా మారుతున్న వేళ, గుక్కెడు నీటి కోసం ఆర్తనాదాలు చెందుతున్నారు. ఆడవిని తలపించే మా గ్రామంపై అధికారులకు చిన్న చూపు, కరెంటు లేక కటిక చీకట్లో కాలం వెల్లదీస్తున్నారు. సరైన రోడ్లు లేక పాములతో సావాసం చేస్తున్నామని వారు వాపోయారు. భూగర్భ జలాలు పూర్తిగా ఇంకిపోయి చేతి పంపుల్లో కూడా చుక్క నీరు రాక ఆ గ్రామస్తులకు గొంతు ఎండుతుంది. వింజమూరు మండలం ఏకిస్తీపురం పంచాయతీ పరిధిలోని చింతలపాలెం గ్రామంలో దాదాపుగా 50 బీసీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. దాదాపుగా ఆ గ్రామం చుట్టు ఏడు బోర్లు ఉన్నాయి. ఆ గ్రామంలో భూమిలోని నీటి లభ్యత పూర్తిగా ఇంకిపోవడంతో అరకొరగా బోరు పని చేయడం వలన పూర్తి స్థాయిలో నీరు అందక ఆ ప్రాంత వాసులు ఇక్కట్లు చెందుతున్నారు. గత రెండు నెలల నుండి ఇలాంటి పరిస్థితులు నెలకొనడంతో గ్రామంలో తాగేందుకు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలో చాలా వరకు పశువులు, జీవాలు ఉన్నాయని వాటికి కూడా నీరు సరిపోక చనిపోతున్నాయని వాపోయారు.



దయవుంచి మా గ్రామానికి నీటి లభ్యత సౌకర్యాన్ని కల్పించాలని వేడుకుంటున్నారు. ఈ విషయంపై సర్పంచ్ చాట్ల రమణారెడ్డిని వివరణ కోరగా మా గ్రామ పంచాయతీ అభివృద్ధికి కొంత మంది వ్యక్తులు అడ్డుపడుతున్నారని, గ్రామంలో నీటి సౌకర్యం కోసం నా వంతు సహాయం చేస్తాను, గ్రామంలో తమ పొలాలలో వేసిన బోర్లు ఇంకిపోతాయని బీసీ కాలనీ సమీపంలో బోరు వేయకుండా అడ్డుపడుతున్నారని అధికారులకు తెలిపిన వారు కూడా ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. ఇటీవల కాలంలో కాలనీకి సమీపంలో బోరు వేయించాలని బోరు బండి గ్రామానికి వస్తే కొంత మంది అడ్డుపడడంతో బోరు వేయలేకపోయామన్నారు. తాగునీటి సమస్య ఉన్న మాట వాస్తవమేనని అనేక చోట్ల బోర్లు అడుగంటి పోవడంతో కొత్తచోట వేయాలంటే కొన్ని ఇబ్బందులు వస్తున్నాయన్నారు.



## విపిఆర్ ఫౌండేషన్‌చే బిటెక్ విద్యార్థినికి 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం



**కోవూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** అన్ని దానాలలో కెల్లా విద్యా దానం గొప్పదని మరో సారి చాటి చెప్పింది విపిఆర్ ఫౌండేషన్. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని విపిఆర్ నివాసంలో గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వైష్ణవి అనే విద్యార్థినికి విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 1 లక్ష రూపాయల చెక్కు అందచేసి దాతృత్వం చాటుకున్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చాటుకున్నరు. నెల్లూరు నగరం పడారుపల్లికి చెందిన వైష్ణవి గతంలో విపిఆర్ విద్యా సంస్థలలో విద్యనభ్యసించింది. విపిఆర్ విద్యాసంస్థలో ప్రతిభావంతులైన విద్యార్థుల పై చదువులకు ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం అందచేసే ఆనవాయితీ కొనసాగింపుగా వైష్ణవికి ఆర్థిక సహాయం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందుకున్న వైష్ణవి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపింది.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన బొప్పరాజు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** రెండు రోజులు జిల్లా పర్యటనలో ఉన్న బొప్పరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఓ అనంద్‌ను మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, అధ్యక్షులు, ఏపీ జేఏసీ అమరావతి, రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు కలిసారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కలిసిన బొప్పరాజు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** రెండు రోజులు జిల్లా పర్యటనలో ఉన్న బొప్పరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్‌ను మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, అధ్యక్షులు మరియు ఏపీ జేఏసీ అమరావతి, రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు కలిసారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలిసిన మాలేపాటి



**కావలి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు వెలగపూడి సచివాలయంలోని వారి కార్యాలయంలో కలవడం జరిగింది ఈ సందర్భంగా దగదర్తి ,రాచర్లపాడు ఛానల్ పనుల్లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర వివరణను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది గతంలో డి.ఆర్ మరియు డి.ఎం చానల్స్ అభివృద్ధికి తాము చేసిన కృషికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రస్తుతం నిర్మాణ పనుల్లో జరుగుతున్న లోపాలను వినతి పత్రం రూపంలో ముఖ్యమంత్రి కి అందించారు కావలి నియోజకవర్గంలో 23000 ఎకరాల పంట పొలాలు బీడు భూములుగా మారనున్నాయని, రైతులకు అన్యాయం జరగకుండా కాపాడాలని ముఖ్యమంత్రికి విన్నవించారు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే సమగ్ర విచారణ జరిపించి, రైతాంగానికి న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటానని మాలేపాటి సుబ్బానాయుడు కి హామీ ఇవ్వడం జరిగింది.

## ఇళ్ల స్థలాల లేఔట్ విషయంపై నిర్లక్ష్యం చేయడం సరికాదు

- అధికారులపై విరుచుకుపడ్డ జాయింట్ కలెక్టర్



**విడవలూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు లేని పేదవారికి విడవలూరు గ్రామంలో ఓ రైతుల వద్ద పొలం కొనుగోలు చేసి స్థలాలు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. అయితే రైతులకు గత ప్రభుత్వ నుండి నగదు అందించకపోవడంతో కొన్నాళ్లగా వేచి చూసి కోర్టును సంప్రదించారు. అప్పటినుండి లేఔట్ కేటాయించిన పొలం నిరుపయోగంగా మిగిలిపోయింది. ఈ ఎడాది రైతు పొలం సాగులోకి తీసుకురావడం జరిగింది. దీనిపై గురువారం జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ లేఔట్ పై పరిశీలన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ లేఔట్ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వ్యవహరించారు. ప్రభుత్వం ద్వారా రైతుకు నగదు చెల్లించకపోతే రద్దు చేయాలని తెలియదా? అని తహసిల్దార్, రెవెన్యూ సిబ్బందిపై మండిపడ్డారు. సుమారు 375 మంది ఇళ్ల స్థలాలు లేని అర్హులు దరఖాస్తు చేసుకున్నట్లయితే భూమి ఇవ్వని వాళ్ళ వద్ద నుండి నివేదిక స్వీకరించి రద్దు చేయాలని తెలియజేశారు. అసలు లేఅవుట్ సంబంధించిన మ్యాప్ ఎక్కడ అని రెవెన్యూ అధికారులను అడగక మొహం చాటేశారు. దీంతో జాయింట్ కలెక్టర్ ఎందుకో తహసిల్దార్ కార్యాలయంలో అంతమంది అధికారులు కనీసం స్కెచ్ మ్యాప్ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారంటే మీరు పని చేస్తున్నారా లేదా మండిపడ్డారు. తహసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ లేఔట్ సంబంధించి భూమిలో ఓ రైతు ప్రభుత్వం నుండి నగదు అందిస్తే నేను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన జెసికి తెలియజేశారు. అనంతరం లేఅవుట్ భూమి సంబంధించి పత్రాలను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సలాం భాష, మండల సర్వేయర్ శ్రీలత, వీఆర్వో దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే నెల్లూరుకి రింగ్ రోడ్డు

- చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వెల్లడి



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** నెల్లూరుకు త్వరలోనే రింగ్ రోడ్డును తీసుకరానున్నట్లు నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.గతంలో తాను కూడా చైర్మన్ గా పని చేసిన సమయంలో డిపిఆర్ సైతం సిద్ధం చేశామన్నారు.తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ దాన్ని పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం నుడా కార్యాలయంలో సికాన్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు,నుడా అధికారులతో కోటంరెడ్డి శ్రీనివాసులు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు రూపొందించిన డిపిఆర్ ప్రజంటేషన్ కోటంరెడ్డి పరిశీలించారు.రెండు,మూడు మార్గాలను కోటంరెడ్డి కి వారు సూచించారు.దీనిపై మంత్రి నారాయణతో సమగ్రంగా చర్చిస్తామని కోటంరెడ్డి తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహకారంతో నెల్లూరుకు రింగ్రోడ్డు తీసుకవచ్చేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు.మహానగరాలల్లో ఉన్న రింగ్ రోడ్డును నెల్లూరుకి తీసుకొచ్చి మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తామని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే పూర్తి చేయిస్తామని ఆయన వెల్లడించారు.

# నాటి విద్యార్థులే.. నేటి గురువులు

### గొప్ప వరం : దేవికరాణి



చదువుకున్న పాత శాలలోనే ఉపాధ్యా యినిగా పనిచే యడం ఎంతో ఆ నందంగా ఉందని దేవిక రాణి తెలి పారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీ ర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించే ఉపా ధ్యాయ వృత్తి అంటే తనకెంతో గౌరవం. ఇక్కడే చదివి ఈ పాఠశాలలోనే బోధించడంలో కలిగే సంతోషం మాటల్లో చెప్పలేనిది. ఇటువంటి అవకాశం దొరకడం సంతోషంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఇప్పుడు ఉండే పిల్లల్లో చదువుకోవాలనే తపన ఎక్కువగా కనిపిస్తుంది. చదువు చెప్పిన విద్యా ర్థులు ఉన్న తంగా ఉంటే ముందుగా సంతోషించేది తామే అన్నారు.

### చదివిన విద్యాలయాల్లోనే బోధన



**కోవూరు , సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** చదువుల తల్లి సరస్వతి ఒక్కొక్కరికి ఒక్కో రూపంలో విజ్ఞానం అందిస్తుంది. కొందరు వైద్యులుగా, ఇంకొందరు ఇంజనీర్లుగా మరికొందరు వివిధ వృత్తుల్లో స్థిరపడతారు. అయితే భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులుగా పనిచేయడం మాత్రం గర్వించదగ్గ విషయం. చిన్ననాడు చదివినకోవూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల పాఠశాలల్లో గురువులుగా బోధించే అవకాశం కొందరికే వర్తిస్తుంది. అలాంటి అపూర్వఅవకాశాన్ని దక్కించుకున్న ముగ్గురు ఉపాధ్యాయినులు ఆనందోతానసహాలకు అంతే ఉండదు.

### అరుదైన అవకాశం : టి. శ్రీలక్ష్మి



మేము చదువుకునే రోజుల్లో ప్రభుత్వ బడుల్లో ఇన్ని సౌకర్యాలు ఉండేవి కావు. ప్రస్తుతం తాను చది విన పాఠశాలలోనే ఉద్యోగంచే స్తుంటే ఎంతో ఆనం దంగా ఉంది. ఇలాంటి అరుదైనఅవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను.

తాను హిందీ ఉపాధ్యాయినిగా మారేం దుకు గతంలో పాఠశాలలో పనిచేసిన ధనమ్మ , గిరిజాకుమారి టీచర్లు తననెంతో ప్రోత్సహిం చారు. అక్క ఉమా కూడా తన చదువుకు ఎంతగానో ప్రోత్సాహాన్ని అందించిందన్నారు. చదువుకున్న పాఠశాలకే ఉపాధ్యాయినిగా రావడం అరుదైన అవకాశంగా భావిస్తున్నానన్నారు.

### - మాటల్లో చెప్పలేని ఆనందం : ఏ. గీతామాధురి



చదువుకున్న చోటే ఉపాధ్యాయ కొలువు సాధించి ఈస్థాయిలో ఉన్నానంటే ఆ ఆనందం మాటల్లో చెప్పలేననిఉపాధ్యాయిని ఏ.గీతామాధురితెలిపారు. తనకుఉపాధ్యాయవృత్తిని ఎంచుకునేందుకు తన తండ్రి అగస్టీన్ మార్గదర్శకమన్నారు. విద్యార్థులను సమాజనిర్దేశకులుగా తయారు చేయడం ఒక్క ఉపాధ్యాయినికే సాధ్యం. అటువంటి గౌరవ ప్రదమైన ఉద్యోగం చేయడానికి తాను ఎంతో సంతోషిస్తున్నానన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కబుషి చేస్తున్నానన్నారు.

# పేదల ఇళ్లపై వైసీపీ రాబంధులు



**మొదటి పేజీ తరువాయి** తిరుమల టీఎంటీ స్టీలు విషయంలోనే టన్నుకు రూ.8600 వరకు తేడా ఉంది. ఒక్క స్టీలు విషయంలోనే రూ.160 కోట్లకు పైగా పక్కదారి పట్టింది. భారీ స్థాయిలో ఆర్డర్స్ ఇచ్చినప్పుడు కంపెనీలు ఖచ్చితంగా ధర తగ్గి స్తాయి. ఇక్కడ మాత్రం అమాంతంగా పెరిగిపోయింది. ఇతర మెటీరియల్ కొనుగోలు పేరుగోత భారీగా దోచేశారు. ఎంఎస్ డోర్ ఫ్రేమ్స్, విండోస్, డోర్షట్టర్స్, ఎలక్ట్రికల్ వస్తువులు, టాయిలెట్ పాన్స్, పీవీసీ ఓవర్ హెడ్ ట్యాంక్స్, వర్లీ ఆర్ట్స్ వంటి 18 రకాల మెటీరియల్‌ను రూ.302.57 కోట్లకు కొనుగోలు చేశారు. నిబంధనల ప్రకారం లబ్దిదారుడి అంగీకారంతోనే అదనపు మెటీరియల్‌ను కొనుగోలు చేసి సరఫరా చేయాలి. కానీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా లబ్దిదారుల అంగీకారం లేకుండానే వారి పేర్లతో మెటీరియల్‌ను తెప్పించేశారు. ఆ మెటీరియల్ గోదాముల్లోనే మగ్గుతున్నా లబ్దిదారులకు ఇచ్చేసినట్టు రికార్డు చేసి యూనిట్ విలువలో ఆ మొత్తాన్ని మినహాయించేశారు. ఉదాహరణకు మార్కెట్‌లో గరిష్టంగా రూ630 విలువ చేసే వర్లీ ఆర్ట్ స్టిక్కర్ కు రూ.1100 వంతున వసూలు చేశారు. వాస్తవానికి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా ఒక్క ఇంటికి కూడా వర్లీ ఆర్ట్ స్టికర్ కనిపించదు. కానీ రికార్డుల్లో మాత్రం రూ.10 కోట్లతో స్టికర్లు వేసినట్టు నమోదు చేశారు. అదనపు మెటీరియల్‌కు సంబంధించి ఆన్‌లైన్ లెక్కలకు, గోదాముల్లోని స్టాకుకు పోల్చి చూస్తే భారీ తేడా ఉంది. ఒక్క ఇంటికి వాడాల్సిన సిమెంటును నాలుగైదు ఇళ్లకు వాడి నాసిరకంగా పనులను చేశారు. మిగిలిన ఇళ్లకు మార్కెట్‌లో కొనుగోలు చేసినట్టు చూపి నగదు తీసుకున్నారు. ఆప్షన్ 3 ఇళ్ల నిర్మాణంలో ప్రధానంగా దోపిడీ బేస్మెంట్ లెవల్ లోనే ప్రారంభమైంది. బేస్మెంట్ లెవల్‌లో చెల్లించే పేమెంట్ షెడ్యూల్‌ను అధికారులు ఇష్టారాజ్యంగా మార్చేశారు. రూ.53వేలుగా ఉన్న బేస్మెంట్ లెవల్ పేమెంటును కొద్ది రోజుల వ్యవధిలోనే రూ.60వేలకు ఆ తర్వాత రూ.70వేలకు పెంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 80 శాతం ఇళ్లను బేస్మెంట్ లెవల్ లోనే వదిలేసి వెళ్లిపోయారు. బేస్మెంట్ స్థాయిలో జరిగిన అవినీతిని తోటపల్లిగూడూరు మండలం వరిగొండలో ప్రత్యక్షంగా చూశాం. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రికి కూడా చూపిందాం. నేను కాలితో తంతేనే అక్కడ గిరిజనుల ఇళ్లకు వేసిన బేస్మెంట్ పడిపోయిన పరిస్థితి. 7 అడుగుల లోతు ఉండాల్సిన బేస్మెంట్ లోతును 2.5 అడుగులకే పరిమితం చేశారు. బేస్మెంట్ ఎత్తు 3.6 అడుగులు ఉండాల్సి ఉండగా 2.5 అడుగులకు మించలేదు. రూఫ్ ఎత్తు 9.6 అడుగులు ఉండాల్సి ఉండగా 8.6 అడుగులు ఎత్తులోనే ఆపేశారు. శ్లాబు మందం 4 ఇంచ్‌లకు మించలేదంటే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో అర్థమవుతుంది. లబ్దిదారుల వద్ద తీసుకోవాల్సిన అంగీకార పత్రాలను కూడా కాంట్రాక్టర్లు, అధికారులే రాసుకుని, సంతకాలు కూడా తామే పెట్టేసుకున్నారు. లక్షల చదరపు అడుగులతో కట్టిన ప్యాలెస్‌ల్లో ఉంటున్న జగన్‌రెడ్డి పేదలకు మాత్రం నిలువ నీడ లేకుండా చేశారు. పేదల ప్రయోజనాలను పణంగా పెట్టి వైసీపీ నేతలకు వేల కోట్లు దోచిపెట్టాడు. ఒక్క వరిగొండలోనే కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విధంగా అక్రమాలు జరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబునాయుడిని కలిసి నెల్లూరు జిల్లాలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కోరాను. సీఎం ఆదేశాలతో జరిగిన విచారణలో ఒక్క నెల్లూరు జిల్లాలోనే రూ.100 కోట్ల అవినీతి జరిగిందని, క్వాలిటీపైనా విచారిస్తే మరో రూ.100 కోట్ల స్కామ్ వెలుగుజూస్తుందిన విచారణ అధికారులు తెలిపారు. విచారణ పూర్తయి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినా బాధ్యులపై ఇంకా చర్యలు లేవు. రికవరీ లేదు. క్రిమినల్ కేసులు లేవు. ముఖ్యమంత్రిని కోరి విజిలెన్స్ విచారణ వేయించుకున్నాం. విచారణలో అక్రమాలు నిర్ధారణ అయినా అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్లపై చర్యలు లేకపోవడం బాధాకరం. జనార్ధన్‌రెడ్డి, నరేంద్రరెడ్డి లాంటి వ్యక్తులు నాసిరకంగా ఇళ్లు నిర్మాంచారని విచారణలో తేలినా బిల్లుల చెల్లింపు కొనసాగిస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయమేమింటే కూటమి ప్రభుత్వం వచ్చాక బోయిళ్ల జనార్ధన్‌రెడ్డికి రూ.126 కోట్ల చెల్లింపులు జరిగాయి. ఈ రోజుకి నిత్యం రూ.60లక్షల చొప్పున ఆయనకు తిరుపతి, వైజాగ్ నుంచి పేమెంట్లు జరుగుతున్నాయి. వినాయక చవితి, ఆగష్టు 15 సెలవు దినాల్లోనే అధికారులు కష్టపడి పని చేసి ఆయనకు పేమెంట్లు చేస్తున్నారు. నెల్లూరులో హౌసింగ్ డీడీగా పని చేసిన దయాకర్ ప్రస్తుతం తిరుపతిలో ఇన్‌ఛార్జి పీడీగా ఉన్నారు. ఇక్కడ పని చేస్తున్న 2023లోనే ఆయన అక్రమాలు, అవినీతిని గుర్తించి ఆరు అంశాల్లో షోకాజ్ నోటీసులిచ్చారు. ఇప్పుడు తిరుపతిలో జనార్ధన్‌రెడ్డి కంపెనీలపై దయాకర్ ఎనలేని ప్రేమ చూపిస్తున్నారు. నెల్లూరులో ఉన్న పీడీ కూడా దారుణాలకు పాల్పడుతున్నారు. మళ్లీ ఇప్పుడు ఆయన సీఈగా పోయే ప్రయత్నాల్లో ఉన్నాడు. అవినీతి, అక్రమాలకు సంబంధించి గత మే నెలలోనే ఆయనకు మూడు నోటీసులిచ్చారు. ఈ అధికారులందరూఈ రోజుకీ నాసి రకంగా పనులు చేసిన కాంట్రాక్టర్లకు యథేచ్ఛగా బిల్లుల చెల్లింపు చేస్తుండటం దుర్మార్గం. నెల్లూరు జిల్లాలో విచారణల పేరుతో ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలోఈ అధికారులే కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. పెద్ద కంపెనీలకు పేమెంట్లు చేస్తే సమస్యలొస్తాయని భావించి కొత్త కొత్త ఏజెన్సీల పేరుతో పనులు చేసినట్లు చూపి బిల్లులు చెల్లించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే 200 కోట్ల అవినీతి జరిగిందని, నిర్ధారణ అయింది. ఇదే క్రమంలో రాష్ట్ర స్థాయిలో రూ.5200కోట్లు దుర్వినియోగం అయినట్లు తెలుస్తోంది. ఆప్షన్ 3 లో భాగంగా రాష్ట్రంలో నిర్మించిన ఇళ్లలో ఎక్కడా నివాసం ఉండే పరిస్థితి లేదు. పేదలు పదికా లాల పాటు కాపురం ఉండాల్సిన ఇళ్లను అవినీతి కూపంలో ముంచడం చూపి కడుపు రగిలిపోతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇంత భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలు జరుగుతుంటే హౌసింగ్ ఎండీ ఏం చేస్తున్నారు. బోయిళ్ల జనార్ధన్‌రెడ్డి కంపెనీకి నిత్యం చెల్లింపులు జరుగుతుంటే ఎండీ స్థానంలో కూర్చుని ఏం చేస్తున్నట్టు పేదలంటే లెక్కలేదా. వైసీపీ పాలనలో జేఎండీగా చక్రం తిప్పిన అధికారినే ఇప్పుడు ఎండీగా నియ మించారు. హౌసింగ్ శాఖను ప్రక్షాళన చేస్తే తప్ప పేదలకు న్యాయం జరిగే పరిస్థితి లేదు. ఆప్షన్ 3 ఇళ్ల నిర్మాణంతో పాటు జగనన్న కాలనీల చదును పేరుతో చేసిన అక్రమాలు, భూసేకరణలో జరిగిన దోపిడి పైనా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కోరుతున్నారు

## కలువాయి సర్వసభ్య సమావేశం



**కలువాయి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం మండలాధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి అధ్యక్షతనసర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని మండలంలో జరుగుతున్న జరగవలసిన అభివృద్ధి పనుల గురించి సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ క్రమంలో రెవిన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ తిరుమల రావు మాట్లాడేందుకు రాగా జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి గత రెండు సంవత్సరాల నుండి జనరల్ బాడీ మీటింగ్‌కి తహసిల్దారు వచ్చిన దాఖలాలు లేవని ఆయనపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనరల్ బాడీ మీటింగ్ అంటే మీకు లెక్కలేదా ! అంటు ఎంపిడి భవానీతో తీర్మానం సిద్దం చేయాలని ఈవిషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ ఎంపిపి పంగా పెంచల నరసారెడ్డి, సొసైటీ అధ్యక్షులు గాడిపర్తి జగదల్‌నాయుడు, తెలుగురాయపురం నీటి సంఘం అధ్యక్షులు మల్లు విజయ్‌బాస్కర్‌రెడ్డి అన్ని శాఖల అధికారులు పంచాయితీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## రైతులు సొసైటీ అభివృద్ధికి సహకరించాలి



**విడవలూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :**మండల కేంద్రంలోని పి ఏ సి ఎస్ చైర్మన్ గా టిడిపి సీనియర్ నాయకులు పొన్నలూరు పురంధర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లకు అధికారులతో వేగవంతంగా సంప్రదింపులు చేస్తున్నామని పేర్కొన్నారు. సొసైటీకి చెల్లించవలసిన బకాయిలను రైతులు చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదేవిధంగా రైతులకు ఎరువులు కొరత లేకుండా చూస్తాం, ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ దద్దోల్ రవి పాల్గొన్నారు.

## యూరియా బ్లాక్ మార్కెట్‌తో రైతులను దోచుకుంటున్న తెలుగుదేశం పార్టీ



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కృత్రిమ యూరియా కొరత సృష్టించి రైతులను మోసం చేస్తూ, బ్లాక్ మార్కెట్‌లో ఎరువులను అధిక ధరలకు అమ్ముతూ తెలుగుదేశం పార్టీ నేతలు దోచుకుంటున్నారని వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ కొణిదల సుధీర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. నెల్లూరు రాంజీనగర్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలు వెచ్చించి యూరియా కొనలేని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో యూరియా బస్తా ధర రూ.270గా ఉన్నా, టిడిపి నేతలు దాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించి రూ.300 నుంచి రూ.400కి అమ్మి కోట్ల రూపాయలు కాజేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా బ్లాక్ మార్కెట్ దందా ద్వారా రూ.200-300 కోట్ల వరకు చేతులు మారుతున్నాయని వెల్లడించారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఈ దందాను అరికట్టాల్సిన బదులు రైతులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారుబఫే లంచ్ క్యూలో నిలబడతారా, యూరియా కోసం క్యూలో నిలబడి తీసుకోలేరా అంటూ రైతుల పట్ల మంత్రి చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర రైతాంగం ఎప్పటికీ క్షమించదని కొణిదల సుధీర్ హెచ్చరించారు. అలాగే గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతే రాజు అన్న నినాదంతో రైతు సంక్షేమానికి కృషి చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సమయానికి ఎరువులు అందజేశారని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి పాలనలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 9న వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆర్‌డిఓకి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## టేకు చెట్ల కథా కమనీష్ వెనక రహస్య రాజకీయ కుట్ర



**పొదలకూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండలంలోని మరుపూరు గ్రామంలో ఒక పొలంలో టేకు చెట్లు దొంగలించారంటూ పొలంకు సంబంధించిన యాజమాని అసత్య ఆరోపణలు చేసి అడ్డంగా దొరికి పోయిన విషయం గురించి పొదలకూరు మండల టిడిపి నాయకులు అసలు ఆ భూమి యజమానితో కలిసి పూర్తి ఆధారాలతో గురువారం వ్యవసాయ భూమి క్షేత్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొలం యజమాని బింగిమల్లి రామమూర్తి, వినోద్ సింగ్, టిడిపి నాయకులు డేగా యశ్వంత్ రెడ్డి, ఆదాల మురళీరెడ్డి, అనీల్ రెడ్డి సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహస్య రాజకీయాలు చేస్తూ పార్టీ విధి విధానాలకు త్రిలోధకాలు ఇచ్చి అనవసర ఆపేక్షతో అందించిన స్క్రిప్ట్‌తో అసత్య ఆరోపణలు చేస్తూ తన పొలంలో ఏమీ టేకు చేట్లు గురించి అబద్ధపు అసత్యపు ఆరోపణలతో ఆడంబరాలు చేస్తూ అధికారులను సర్వే తనిఖీలో అడ్డంగా దొరికిగిపోయిన ఆరోపించిన రాజేశ్వరమ్మ బాగోతం గురించి నాయకులు ఇలా వివరించారు. నీ పొలంలో అసలు టేకు చెట్లు ఉన్నాయా రాజేశ్వరమ్మా అని పొదలకూరు మండలం మరుపూరు సమీపంలోని 11.78 ఎకరాల బీడు పొలం యజమాని నెల్లూరుకు చెందిన బింగిమల్లి రామమూర్తి తన మిత్రుడు వినోద్ సింగ్ పొదలకూరుకి చెందిన టిడిపి యువనాయకులు డేగ యశ్వంత్ రెడ్డి, ఆదాల మురళి రెడ్డి, అట్లూరు అనీల్ కుమార్ రెడ్డిలు ప్రశ్నించారు. ఈ సందర్భంగా పొలం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి పొలం యజమాని బింగిమల్లి రామమూర్తి మాట్లాడుతూ తమకు మరుపూరు వద్ద 11.78 ఎకరాల తోట ఉందని ఇప్పటికే తమ తోటలో మూడు సార్లు టేకు చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసినట్లు తెలిపారు. తోటబాగుగోలు చూసే వారు లేకపోవడంతో దుండగులు తరచుగా తోటలోకి అక్రమంగా టేకు చెట్లు కొట్టుకువెళ్లడం పరిపాటిగా మారిందని తెలిపారు. మూడేళ్ల క్రితం ఈ తోట బాగోగులు చూసుకోవలసిందిగా ఫ్యామిలీ ఫ్రెడ్ అయిన యశ్వంత్ రెడ్డికి అప్పగించినట్లు వ్యక్తులు ఈ నేపథ్యంలో ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు తోటలోకి ప్రవేశించి టేకు చెట్లను అక్రమంగా నరికివేసినట్లు తమ దృష్టికి రావడంతో వెంటనే పొదలకూరు పోలీస్ స్టేషన్ లో గత నెల 9న ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తమ తోట ప్రక్కనున్న కందిగట్ల రాజేశ్వరమ్మ అనే మహిళ తనకు చెందిన 20 ఎకరాలలో సుమారు 100 టేకు చెట్లు నరికినట్లు ఆరోపించింది. అసలు టేకు చెట్లే లేని పొలంలో టేకు చెట్లు ఎలా నరుకుతామనేది ప్రశ్న. అనంతరం డేగా యశ్వంత్ రెడ్డి ఆదాల మురళీరెడ్డిలు మాట్లాడుతూ అక్రమంగా టేకు చెట్లు కొట్టి బ్రతకాలసిన అవసరం తమకు తేదని రాజేశ్వరమ్మ తనపై నిరాదరణ ఆరోపణకు చెయ్యడం పద్ధతి కాదన్నారు. కూటమి ప్రభుత్వం భాగమైన బిజెపిలో ఉంటూ ఏ పాపం ఎరగని తమపై నిందలు వేయడం కరెక్టు కాదని పద్ధతి మార్చుకోవాలన్నారు. రాజేశ్వరమ్మ పొలంలో అసలు టేకు చెట్లే లేవని లేని చెట్లను తామే నరికినట్లు నిందలు వేస్తుందని అన్నారు. ఆమె వెనుక ఎవరో ఉంది నడిపిస్తున్నారని పేర్కొన్నారు. తమ నాయకుడు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డికి మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించకుండా చేసేందుకు బురద జల్లుతున్నారని తమ నాయకుడు సోమిరెడ్డికి తనయుడు రాజగోపాల్ రెడ్డి అంత అవసరం లేదన్నారు. రాజకీయంగా ఎదురుకోలేక దొంగదారులు తొక్కడం మంచ పద్ధతి కాదన్నారు. ఎవరైన రాజకీయాల్లోకి వచ్చి ఆస్తులు పోగుచేసుకుంటారని తమ నాయకుడు సోమిరెడ్డి ఆస్తులు పోగొట్టుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోవాలని తనపై అక్రమ టేకు చెట్లు నరికివేతకు సంబంధించి ఎలాంటి సంబంధం లేదని రాజేశ్వరమ్మపై పరువునష్ట దావా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయనున్నట్లు వారు వెల్లడించారు.

## ఘనంగా మిలాదునబీ వేడుకలు

## జెండాదిబ్బలో వేడుకగా గంధమహోత్సవం



**సంగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో ప్రవక్త మొహమ్మద్ సొల్లెల్లాహు అలైహివ సలీం వారి 1500 వ మిలాదున్నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్తానయో ఖాదరియా వఖాస ఖాయో చిష్తియాలో హజరత్ ఖ్వాజా అబుల్ అలా షాహ్ మొహమ్మద్ ఖాదర్‌బాషా మొయినీ ఖాలీది వజూదీ షంసి చిష్తివుల్ ఖాదరి గారి ఆద్వర్యంలో శిష్య బృందంతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. పెద్దఎత్తున బాణా సంచిని కాల్చారు. రాత్రికి పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మహిఫిలే సమా ( ఖవాలి) కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా గురువు మాట్లాడుతు శుక్రవారం ఉదయం 9 గంట నుండి మద్యహ్నం 12 గంటల వరకు ప్రవక్త దీదారే ఆసారే ముబారక్ జరుతారని తెలిపారు.

## టీబీ వ్యాధి నివారణకు వైద్యులు కృషి చేయండి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో టీబీ నివారణకు వైద్యులంతా చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్కే ఖాదర్ వలి కోరారు. నెల్లూరులోని ఫోన్ ఎక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, అరవింద్ కిడ్నీ సెంటర్‌ను, టీబీ ఎలిమినేషన్ కార్యక్రమంలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రైవేటు వైద్యులు టీబీ వ్యాధిని గుర్తించి, వ్యాధి నివారణోపాయాలను అన్వేసించాలని సూచించారు. వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తించి, టీబీ వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వ వైద్యశాలకు రెఫర్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో టీబీ వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం వ్యాధిని నివారించేందుకు ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందజేస్తుందని ఈ విషయాన్ని వైద్యులు, వ్యాధి సోకిన బాధితులకు తెలియజేయాలని కోరారు. ఇంటెన్సిఫైడ్ టీబీ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించినట్లు అందరూ ప్రైవేటు వైద్యులు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పబ్లిక్ ప్రైవేటు మిక్స్ కోఆర్డినేటర్ పి.హరీష్, భవ్య కోఆర్డినేటర్ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల బాధ్యత నేను తీసుకుంటా



**ఉదయగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** చిన్న వయసులో అంగవైకల్యం కలిగి ఉన్న విద్యార్థుల ప్రత్యేక అవసరాలు తాను బాధ్యతగా తీసుకొని వారి అవసరాలు తీరుస్తానని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణ నిర్ధారణ శిబిర కార్యక్రమం గురువారం విద్యాశాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో 8 మండలాల్లో ప్రత్యేక అవసరాలు అవసరమైన విద్యార్థుల భవితకు తాను తోడుంటానని వారిని పవిద్యావంతులను చేసే బాధ్యతను తీసుకుంటానని ఇందుకు ప్రభుత్వం తరుపున అందాల్సిన సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 352 మందికి పైగా ప్రత్యేక అవసరాలు అవసరమైన విద్యార్థులు ఉన్నట్లు వారందరిని ఈ వేదిక వద్దకు తీసుకురావడం వారికి నిర్ధారణ పరీక్షలు చేయించిన విద్యాశాఖ జాయింట్ డైరక్టర్ మువ్వా రామలింగంకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి మండల కేంద్రంలో విద్యా వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే భవిత కేంద్రానికి వచ్చే విద్యార్థులకు వారి అటెండర్‌లకు ప్రభుత్వం ప్రతి ఏడాది ఆర్థిక సాయం పలు రకాలుగా అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక అవసరాల విద్యార్థుల తల్లిదండ్రుల వారి విద్య పట్ల ప్రత్యేక శ్రద్ద కనపరిచి వారిని విద్యా వంతులను చేస్తే వారి జీవనాన్ని కొనసాగించేందుకు చదువు ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లలు తల్లిదండ్రులకు భారం కాకుండా ఉంటారన్నారు. కాబట్టి ప్రతి ప్రత్యేక అవసరమైన విద్యార్థి తల్లిదండ్రులు శ్రద్దగా ప్రభుత్వం అందించే సౌకర్యాలతో వారిని విద్యావంతులు చేయాలని కోరారు. వీరికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఇచ్చిన భరోసాతో వారి తల్లిదండ్రులు విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల శాఖ అధికారులతో పాటుగా స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు, ప్రత్యేక అవసరాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** కోవూరు లోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం ప్రాత: కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాం గణంలో భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమానికి ఉభయకర్తలుగా తలారి వెంకటేశ్వర్లు, రజని దంపతులు వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రజత్‌కుమార్‌రెడ్డిని సన్మానించిన నేతలు



**కోవూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** వైసీపీ పార్టీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జిగా నియమితులైన జి. లక్ష్మి గురువారం కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డిని వారి నివాసంలో కలిసి శాలువా, పూలమొక్కతో అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీసునంద, వైసీపీ నాయకులు ఉన్నారు.

## పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచేలా దృష్టి సారించాలి



**కోవూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులు పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామంలో గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రంలో ఉచిత వెటర్నరీ ఫెర్టిలిటీ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమయానుకూలంగా సీజన్ వారీగా టీకాలు వేయించేలా చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పశువులకు సంబంధించి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే వాటిని సకాలంలో నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి శిబిరాలు పశు పోషకుల ఆర్థికాభివృద్ధికి పూర్తిస్థాయిలో దోహదపడతాయన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి శిబిరాలు అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. పాడి రైతులు కృత్రిమ గర్భధారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ సుష్మ, డాక్టర్ షబానా, పశు సహాయకులు, పాడి రైతులు ఉన్నారు.

**- పశువులకు అందించిన సేవలు**

చెర్లోపాలెం ఈ సేవ కేంద్రంలో గురువారం నిర్వహించిన శిబిరంలో 150 గొర్రెలకు నట్టల నివారణ చికిత్స అందించారు. 55 దూడలకు ఏలికపాముల మందులు అందించి వారికి తగు సూచనలు చేశారు. అదేవిధంగా పశువులకు సంబంధించి గర్భకోశ సంబంధిత వ్యాధులు నయం చేయడం, చూడు పరీక్షలు నిర్వహించడం మొత్తం 52 పశువులకు ఈ శిబిరంలో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో చెర్లోపాలెం, మోడేగుంట పరిధిలోని పశు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్దేశించిన మెనూను తప్పక అమలు చేయాలి



**కోవూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం తప్పక అమలు చేయాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత వెలికి తీసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. చిన్నారులకు ప్రాథమిక దశ నుంచి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## విడవలూరులో నేత్రదానం



**విడవలూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన నక్క విజయ్ కుమార్ (49) మృతి చెందారు. వివరాలు కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న విజయ్ కుమార్ చనిపోవడంతో కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. ఇంటికి పెద్దదిక్కైనా మనిషిఇక లేకపోవడంతో సభ్యులు రోధిస్తున్నారు. ఆయన నేత్రాలను మన సేవ సంస్థ దేవళ్ళ శ్రీనివాసులు రెడ్డి సహకారంతో నెల్లూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు కుటుంబ సభ్యులు దానం చేశారు. ఎల్ వి ఐ ప్రసాద్, హాస్పిటల్ టెక్నికల్ సునీల్ స్వీకరించారు.

## జగత్ ప్రవక్త 1500వ జన్మదినోత్సవం వేడుకగా గంధమహోత్సవం




**బుచ్చి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం ఖాజానగర్‌లో జగత్ ప్రవక్త 1500 వ జన్మదినోత్సవం పురస్కరించుకొని వేడుకగా గందమహోత్సవం నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెంలో నగర పంచాయితీలోని ఖాజనగర్‌లో స్దాపించబడి ఉన్న" ఆస్తానయె -ఖాదరియా " పీఠాదిపతి ఖాజా అబుల్ ఇర్‌ఫాన్ షా మొహమ్మద్ అబ్దుల్ అజీజ్‌ఖాలిది ఖాదరి,చిష్తి, సుహర్ వర్ది ఆద్వర్యంలో " మస్‌జిద్ అల్‌అమీన్ " కమీటి అద్యక్షులైన సయ్యద్ సర్దార్ సాహెబ్ నాయకత్వాన, మసీద్ కమీటి సభ్యులు మరియు గ్రామస్తుల సహకారంతో మిలాదునబి జగన్ ప్రవక్త 1500 వ జన్మదినోత్సవం సందర్భంగా మేళతాళాలతో వైభవంగా గంధమహోత్సవం నిర్వహించారు.ఈ సందర్బంగా గురువులు మాట్లాడుతు శాంతిసందేశానికి మారుపేరు ఇస్లాం అని చెప్పారు. శాంతిదూత జగత్ ప్రవక్త హజరత్ మహమ్మద్ ముస్తఫా సోల్లేల్లాహు అలైహి వసల్లిమ్ అరేబియా దేశంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మక్కా నగరంలో 371 సంవత్సరం జన్మించారని చెప్పారు. వారి కృషి ఫలితాంగా నేడు ప్రపంచంలో నలుమూలలో ఇస్లాం మతస్దులు కానబడుతున్నారని అన్నారు. మానవసేవే మాధవసేవ అన్నదే ఆయన మత ప్రచారంలోని ముఖ్య సారంశం అని తెలిపారు.ఈకార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో పాల్గోన్న భక్తులందరికి సహపంక్తి బోజనం ఏర్పాటు చేశారు.

## ఒక్కోక్క విద్యార్దికి మెను చార్జీలు 20 రూపాయాలు ఇవ్వాలి



**బుచ్చి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు ఒక్కోక్క విద్యార్థికి 20 రూపాయాలు ఇవ్వాలని మద్యహ్న బోజనం పథకం కార్మికుల యూనియజ్ జిల్లా కార్యదర్శి షేక్ రెహానా బేగం గురువారం సిఐటియు కార్యాలయంలో మండల మహా సభ జరిగింది.ఈ సందర్బంగా సిఐటియు మహిళా నాయకులు మాట్లాడుతు ఈ పథకంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం 10000 రూపాయాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 5 వ తేది లోపల వేతనాలు,బిల్లులు చెల్లించాలని,గ్యాస్ ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. మౌళిక వసతులు వంట షెడ్స్ ,మంచినీరు , గ్లౌజులు మాస్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిచేసిన చోటే ప్రమాదం సంభవిస్తే ప్రమాధ భీమా 20 లక్షలు చెల్లించాలని అన్నారు. హైస్కూల్‌లో పనిచేసే వర్కర్లకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కర్లకు రెండు సంవత్సరాలకు రెండు జతల యూనిఫాంలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమీటిని ఎన్నుకున్నారు. అద్యక్ష, కార్యదర్శులుగా గద్దె ఎల్లమ్మ, కోరాబత్తిన నిర్మల ,కోశాదికారిగా ఏవి గాయిత్రి వెనుక ఏడు మంది సభ్యులతో మండల కమీటి ఏర్పాటు జరిగింది. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, పాల్గోన్నారు.

## 6న గిరిజనుల భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** గిరిజనులకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని నెల్లూరు ఆర్డీఓ ఎస్ఎస్ అనూష పేర్కొన్నారు. గురువారం ఆమె ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు. గిరిజనులను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. వారికి అవసరమైన ఆధార్, రేషన్ కార్డులను ప్రత్యేక క్యాంపుల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్లలో గిరిజనుల కోసం ప్రత్యేక క్యాంపులు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆధార్, రేషన్ కార్డు కలిగి ఉంటే అర్హులైన వారికి పింఛన్ల మంజూరుకు వీలు కలుగుతుందన్నారు. ఈ నెల 6వ తేదీ గిరిజనుల భూ సమస్యల పరిష్కారం కోసం నెల్లూరు ఆర్డీఓ కార్యాలయంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజనులు భూమి కలిగి సాగు చేసుకుంటున్నట్లయితే అసైన్‌మెంట్ కమిటీ ద్వారా పట్టాల మంజూరుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే డీఫారం భూములు సాగుదారులుగా ఉంటే వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వారు నివసిస్తున్న చోట ఇళ్ల స్థలాలకు కూడా పట్టాలు అందజేస్తామని తెలిపారు. నెల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని గిరిజనులు తమ విజ్ఞప్తులను అందజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 4, ప్రభాతవార్త :** నెల్లూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నామని, నెల్లూరు అర్బన్, రూరల్ ఎంఈఓ బి.తిరుపాలు తెలిపారు. విద్యాబోధనలో ఉత్తమ సేవలు అందించే క్రమంలో వారు చేస్తున్న కృషిని గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయులుగా పరిగణించి సన్మానించడం జరుగుతుందన్నారు. నెల్లూరు అర్బన్, రూరల్ ప్రాంతంలోని వివిధ స్కూళ్ల నుంచి దాదాపు 30 మంది ఉపాధ్యాయులను గుర్తించడం జరిగిందని, వీరందరిని అభినందిస్తామన్నారు. అలాగే జనవరి నుంచి సెప్టెంబర్ లోపు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను కూడా సత్కరించడం జరుగుతుందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు ఉపాధ్యాయులంతా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. క్రమశిక్షణ, పాఠ్యాంశాలను బోధించడంలో శ్రద్ధ, డ్రాప్ అవుట్స్‌ను గుర్తించి, వారిని బడిలో చేర్పించడం, వారిని కొనసాగించడంలో ఉత్తమ సేవలు అందించిన వారిని ప్రోత్సహించేందుకు ఈ అభినందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## బీజేపీ జిల్లా మీడియా ఇన్‌ఛార్జీగా చిన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** బీజేపీ నేత చిన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డిని జిల్లా మీడియా ఇన్‌ఛార్జీగా నియమించారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బాధ్య తలను జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి గురువారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో చిన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డికి అప్పగించారు. రాష్ట్ర నాయకులు గడ్డం విజయ్ కుమార్, జిల్లా జనరల్ సెక్రటరీ యశ్వంత్ సింగ్ సమక్షంలో శ్రీనివాసులురెడ్డి మీడియా ఇన్‌ఛార్జీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. పార్టీలో 35 సంవత్సరాలుగా శ్రీనివాసులురెడ్డి తన సేవలను కొనసాగిస్తున్నారు. నగర ఉపాధ్యక్షులుగా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా, రైల్వే కన్సల్టేటివ్ కమిటీ మెంబర్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించారు. ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి బీజేపీ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి శ్రీనివాసులురెడ్డికి సూచించారు.

## మునిసిపల్ మోడల్ స్కూల్ విద్యార్థులకు దంతవైద్య పరీక్షలు



**కావలి, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:**కలయిక విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో రామమూర్తిపేట లోని సాయిబాబా మందిరం వద్ద ఉన్న మునిసిపల్ మోడల్ స్కూల్ నందు దంతవైద్య నిపుణులు డాక్టర్ కొండ్రెడ్డి రాధికారెడ్డి పాఠశాల విద్యార్థులకు గురువారం దంత పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజ్ఞానకేంద్రం కన్వీనర్ జి.లావణ్య ,జి.రాంప్ర సాద్ మాట్లాడుతూ ఈ పాఠశాలను ప్రభుత్వ పథకమైన పీ4 కింద దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పాఠశాల విద్యార్థులకు దంతపరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలియజేశారు కొండారెడ్డి దంత్వైద్యశాల నిర్వాహకురాలు డాక్టర్ కొండ్రెడ్డి రాధికారెడ్డి విజ్ఞానకేంద్రం సలహాదారు,సి.శారద అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుని బి.సాయికుమారి మాట్లాడారు కలయిక విజ్ఞానకేంద్రం తమ పాఠశాలను పీ4 పథకం కింద దత్తత తీసుకుని పాఠశాల కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడంలో భాగంగా విద్యార్థులకు దంతపరీక్షలు చేయించడం ద్వారా పిల్లలకు ఆరోగ్యాన్ని కాపాడుకునే సూచనలు చేయడం తమకెంతో సంతోషాన్ని కలిగిస్తో ందని అన్నారు డాక్టర్ కె రాధికారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం మహాభాగ్యం అంటారని పిల్లలందరూ తమ ఆరోగ్యాన్ని తమ చేతుల్లోనే ఉండేలా చూసుకోవాలని, దంత సంరక్షణ కోసం చాక్లెట్లు, స్వీట్లు ,అత్యంత గట్టి,అంత్యంత చల్లని ఆహారపదార్థాలను తీసుకోరాదని తెలియజేశారు రోజుకు రెండుసార్లు దంతాలను శుభ్రపరచుకోవాలన్నారు రోడ్ల వెంబడి అమ్మే ఫాస్ట్ ఫుడ్స్,ఎన్నో నెలల క్రితం ప్యాక్ చేసి ఉంచి అమ్మే ఆహారపదార్థాలను తినరాదని, చెప్పూ కిళ్లీ ఖైనీ గుట్కాలను తినరాదని తెలియజేశారు అనంతరం డాక్టర్ రాధికా రెడ్డిని కలయిక విజ్ఞాన కేంద్రం బాధ్యులు దుశాల వాళ్ళతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈకార్యక్రమంలో ఎం.పార్వతీశంకర్,కె కవిత,ఎం.రజనీకాంత్ ,బి.హరనరపరెడ్డి, నక్కా,సాయిరాం ప్రసాద్, ఉమాశర్మ,కలయికవిజ్ఞాన కేంద్రం మిత్రబృందం,జి మేరీ మంజుల, ఎన్.సాయి కుమారి, దొరసానమ్మ, కె.రాజ్యలక్ష్మి ,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

## అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు ఇంటర్వ్యూలు



**వింజమూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీకార్యకర్తల, ఆయా పోస్టులకు గత నెలలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 10వ తేదీన కావలి ఆర్డీఓ కార్యాలయం నందు ఉదయం 9గంటల నుండి ఇంటర్వ్యూ నిర్వహింపబడతాయని సీడీపీఓ పద్మజా కుమారి తెలిపారు. గత నెలలో 5వ తేదీ నుండి 26వ తేదీ వరకు 11 కార్యకర్తలు 12 ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే కాగా వారికి ఈనెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు కాల్ లెటర్స్ పంపబడతాయన్నారు. 10వ తేదీ ఉదయం 9గంటల నుండి ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయన్నారు. ఈ ఇంటర్వ్యూలు డివిజన్లు వారీగా జరుగుతాయని తెలిపారు. 10వ తేదీ ఉదయం కావలి డివిజన్ పరిధిలోని వింజమూరు కలిగిరి, జలదంకి మండలాలకు చెందిన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉందన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికేట్‌తో పాటు జిరాక్స్ సెట్ కూడా తీసుకు వెళ్లాల్సి ఉందన్నారు. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు.

## రేపు స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ కార్యక్రమం



**వింజమూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** వింజమూరులో శనివారం మధ్యాహ్నం 3గంటలకు స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలుగుదేశం పార్టీ కార్యాలయం కో ప్రకటనలో తెలియజేశారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో స్థానిక బంగ్లా సెంటర్ నుండి ఎస్వీ కన్వెన్షన్ హాల్ వరకు ఈ ర్యాలీ నిర్వహించబడుతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటు ఈ సభలో ఎమ్మెల్యే ప్రసంగిస్తారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళల పాలిట వరంగా మారిన స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందున ఈ విజయోత్సవ ర్యాలీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, బీజేపీ, జనసేన నేతలు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## గుర్తు తెలియని శవం ఆచూకీ తెలపండి



**వింజమూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధి లోని తక్కెళ్ళపాడు గ్రామ చెరువులో గుర్తు తెలియని మహిళా శవం గుర్తించారు. వీఆర్వో సహాయంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీర ప్రతాప్ తెలిపారు. మహిళ సుమారు 50 నుండి 55 సంవత్సరాల వయసు ఉంటుందని ఎవరికైనా ఆచూకీ తెలిసినట్లయితే ఎస్సై నెంబరు 94407 96375 కు ఫోన్ చేసి సమాచారాన్ని తెలుపగలరని ఆయన తెలిపారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయినిగా మణి



**ఆత్మకూరు,సెప్టెంబరు4,ప్రభాతవార్త :** ఆత్మకూరుకు చెందిన , మండలంలోని కరటంపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న పాపిశెట్టి మణి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయనిగా ఎంపిక య్యారు. శుక్రవారం మండల స్థాయిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఆమె ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఆమె ప్రస్తుతం కరటంపాడు ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుండగా గతంలో ఆత్మకూరు బాలికోన్నతపాఠశాల, చిలకలమర్రి, నందవరం ఉన్నతపాఠశాలల్లో కూడా పనిచేశారు. బోధనలో మేటి – నిబద్ధతలో ఘనాపాటిగా అన్ని చోట్ల పేరుగాంచి విద్యార్థుల అభిమానాన్ని వారి తల్లిదండ్రుల మన్ననలను పొందారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న మణి నిజాయితీ, నిబద్ధత , అంకితభావం, చిత్తశుద్ధి కలిగి విధులు నిర్వహిస్తూ అటు అధికారుల, ఇటు ప్రజల మన్ననలు, ప్రశంసలు పొందారు. గురుపూజోత్సవం సందర్భంగా ఆమెను మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపిక చేసి శుక్రవారం అవార్డును అందజేయనున్నారు. ఆమె ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికైన సమాచారాన్ని తెలుసుకున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు ,బంధుమిత్రులు ఆమెను అభినందనలతో ముంచెత్తి ప్రశంసల వర్షం కురిపించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన శ్రీనివాసరాజు



**వింజమూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని జీబీకేఆర్ఎస్‌టీ కాలనీలోని 2వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న ఓంకారం శ్రీనివాసరాజు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. శుక్రవారం నెల్లూరు జిల్లా పాలనాధికారి కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో ఈ ఉత్తమ అవార్డును అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మిత్ర బృందం అభినందించారు.

## నిమజ్జనోత్సవంలో పాల్గొన్న జనసేననేత కొట్టే



**జలదంకి,సెప్టంబర్4,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన జలదంకిలో చివరివిడత వినాయకనిమజ్జనోత్సవం గురువారం ఆనందోత్సాహాలమద్య సాగింది.స్థానిక నిమ్మలపల్లి శ్రీనివాసులు మిల్‌ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకవిగ్రహం 9రోజులపాటు విశేషపూజలందుకొని నిమజ్జనానికి తరలింది.జలదంకి గణేష్‌యూత్ ఆద్వర్య ంలో జరిగిన ఈఉత్సవంలో ఉదయగిరి నియోజకవర్గ జనసేన పిఐసి కొట్టే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఆయనకు పార్టీ సీనియర్‌నేత నిమ్మల పల్లి రామచైతన్య తదితరులు ఘనస్వాగతం పలికారు. స్వామివారి తీర్ధప్రసాదాలు అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరిం చారు.అనంతరం ఏర్పాటుచేసిన లడ్డు వేలంపాట పోటాపోటీగ జరిగింది.పలువురు యువకులు లడ్డును దక్కించుకునేందుకు ఆశక్తిచూపారు.చివరకు నాగిశెట్టి బ్రదర్స్ శ్రీను,పవన్‌లు 53వేలకు దక్కించుకున్నారు.సాయంత్రంవేళ ఉత్సవం భక్తుల కోలాహలం మద్య డిజెసౌండ్స్,బాణాసంచాపేలుళ్ళమద్య సాగింది.రంగులు చల్లుకుంటు యువత,మహిళలు,పిల్లలు చిందులువేస్తు కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సముద్రతీరానికి తరలి నిమజ్జనం చేశారు.

## నిమజ్జనానికి బయలుదేరిన భారీ గణనాథుడు



**కావలి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కావలి కలుగోల శాంభవి దేవి ఆలయ ప్రాంగణము నందు మానస సెంటర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, ఏఎంసీ మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుడు గత తొమ్మిది రోజులుగా విశేష పూజలు అందుకుని గురువారం భారీ ఊరేగింపుతో కనివిని ఎరుగని రీతిలో గ్రామోత్సవం, నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది గ్రామోత్సవం, నిమజ్జన కార్యక్రమానికి మానస సెంటర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగింది ఈ గ్రామోత్సవంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పుల వాయిద్యాలు, మేళతాళాలు భారీ బాణాసంచతో డీజే శబ్దాలతో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది గ్రామోత్సవాన్ని చూసేందుకు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు అనంతరం భారీ గణనాథుని నిమజ్జనం చేయడం జరిగింది ఈ నిమజ్జన కార్యక్రమానికి పోలీస్ శాఖ వారు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది

## ఉత్సాహంగా ఉపాధ్యాయుల ఆటల పోటీలు



**కోవూరు,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో గురుపూజోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యా యులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. అనంతరం గెలుపొందిన ఉపాధ్యాయులకు బహు మతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ సమాజ నిర్దేశకులు గురువులే అని, వారు చూపిన బాటలో విద్యార్థులు పయనించి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. అంతకుముందు భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు.

## కోవూరు మార్కెటింగ్ చైర్మన్ గా వంశీకృష్ణారెడ్డి



**విడవలూరు,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త :** కోవూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్మన్గా విడవలూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన బెజవాడ వంశీకృష్ణారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం 18 వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించినట్లు టిడిపి నాయకులు తెలియజేశారు. ఈ శుభ సందర్భంగా కోవూరు నియోజకవర్గం మండల టిడిపి నాయకులు ఆయనకు పదవి ఇవ్వడం ఎంతో సంతోషమని కొనియాడారు. వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వారి ఆలోచనలతో తమకు ఇచ్చిన పదవి సంతోషం, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తోడ్పడుతాను ప్రభుత్వానికి సేవ చేస్తానన్నారు.

## తుఫాన్ నగర్‌లో తలసేమియా అవగాహనా శిబిరం




**కావలి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** రక్తహీనత ఉన్న చిన్నారులకు ఉచితంగా హీమో గ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, వారికి రక్తశాతం తక్కువగా ఉన్నవారికి అండగా ఉంటామని కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, తలసేమియా డే కేర్ సెంటర్ కన్వీనర్ కె హరినారప రెడ్డి తెలి పారు. పట్టణంలోని తుఫాన్ నగర్ జనరల్ కాలనీ మరియు అంగన్వాడీ కేంద్రంలో రెండు నెలల నుండి12 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులకు రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరినారప రెడ్డి మాట్లాడుతూ, పట్టణం మరియు పరిసర ప్రాంతాలలోని పేదల కాలనీలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ టి రమ్య మాట్లాడారు, పిల్లలలో సహజంగా పౌష్టిక ఆహార లోపం వలన రక్తహీనత ఉంటుందని, కొంతమందిలో తలసేమియా, సికిల్ సెల్ లాంటి జన్యుపరమైన వ్యాధుల వలన కూడా రక్తహీనత ఉంటుందని అన్నారు. పౌష్టిక ఆహారం వలన రక్తహీనత ఉన్నవారికి అదనపు ఆహారం మరియు మందుల వలన రక్తహీనత తగ్గుతుందని, కానీ తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి పీడితులకు ప్రత్యేకంగా చికిత్స, తరచూ రక్తం ఎక్కించడం చేయాలని అన్నారు. ఆ జన్యుపరమైన వ్యాధులు ఉన్న చిన్నారులను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆమె వివరించారు. ముందుగా తుఫాన్ నగర్ లో 72 మంది రెండు నెలల నుండి 12 నెలల వయస్సు లోపల ఉన్న చిన్నారులకు హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించగా, ముగ్గురికి రక్తహీనత ఉందని, వారికి ఇతర పరీక్షలు నిర్వహించి చికిత్స ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంగలరావు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మహేష్, సూపర్వైసర్ ప్రసాద్, ఏయన్ యం రమాదేవి, రెడ్ క్రాస్ మరియు అంగన్వాడీ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి



**బిట్రగుంట సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**సెప్టెంబరు 13 న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోక అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పిల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్ లో ఇవ్వటం జరుగుతుందని తెలిపినారు.అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో సెప్టెంబరు 13 న శనివారం కావలి లో జరుగు మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్ లో నిరుపేదలకు,ఎస్సి,ఎస్టీలకు ఉచిత న్యాయ సహాయము న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. ఈ మెగా జాతీయ లోక ఆధాలత్ లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని కోరారు.

## బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తి అరెస్ట్

**కావలి, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో బాలిక పై అత్యాచారం చేసిన కేసులో కావలి రూరల్ మండలం,రుద్రకోట గ్రామానికి చెందిన పాలకీర్తి బ్రహ్మయ్య అనే ముద్దాయిని కావలి ఎస్పిడిఓ అరస్టు చేసి,రిమాండ్‌కు పంపడం జరిగిందని గురువారం కావలి రూరల్ పోలీసులు తెలియజేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన రత్నయ్య



**మర్రిపాడు,సెప్టెంబరు 4,ప్రభాతవార్త :** మండలంలోని చుంచులూరు ఎస్సీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొంతు రత్నయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాలల అభివృద్ధికి , విద్యార్థుల అభ్యున్నతికి వారు చేసిన విశిష్ట సేవలకఉ గుర్తింపుగా అవార్డు రావం పట్ల వారికి మండల విద్యాశాఖాధికారులు తిరు పతయ్య, ధనలక్ష్మి, మండలంలోని ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, గ్రామ స్తులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## అంగన్‌వాడి ధరఖాస్తుదారులకు 10,11న ఇంటర్వ్యూలు

**జలదంకి,సెప్టంబర్4,ప్రభాతవార్త:**అంగన్‌వాడి వర్కర్స్,ఆయాల పోస్టులకు ధరఖాస్తుచేసుకున్న కావలి, కందుకూరు డివిజన్‌లకు చెందిన వింజమూరు,కలిగిరి,జలదంకి,కొండాపురం మండలాలకుచెందిన అభ్యర్దులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని వింజమూరు ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజాకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.కావలి డివిజన్ వారికి ఆర్‌డిఒ తన కార్యాలయంలో ఈనెల10 ఉదయం 9 గంటకు ఇంటర్వ్యూలు చేపడతారని,అలాగే కొండాపురం మండలం వారికి కందుకూరులోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల11 ఉదయం 9గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఆమె వివరంచారు.కావున దరఖాస్తుదారులు ఆయా తేదీలలో వారివారి ఒరిజినల్ సర్టిఫికేట్లతోపాటు ఒకసెట్ నకలు తీసుకొని హాజరు కావాలని సిడిపిఒ కోరారు.

## స్వర్గీయ ఎటూరి రామిరెడ్డి చిరస్మరణీయులు



**కావలి, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** ఏటూరు రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎటూరి రామి రెడ్డి చిరస్మరణీయులని కావలి పట్టణం లోని ప్రముఖులు ఆయన సేవలను కొనియా దారు,ఎటూరి రామిరెడ్డి ఇటీవల కాలంలో ఆకాల మృతి చెందిన సందర్భంగా ఆయన సంస్కరణ సభ కావలి సంకుల వారి తోటలోని ఎటూరి రామిరెడ్డి కళ్యాణ మండపం నందు గురువారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎటూరి రామిరెడ్డి చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు ఎటూరి రామిరెడ్డి జీవితాంతం పేద ప్రజలకు అండగా ఉంటూ వారికి సేవలు అందించడంలోనే సంతృప్తి చెందారని తెలియజేయడం జరిగింది. ఆయన పేరు మీద ట్రస్ట్ స్థాపించి ట్రస్టు ద్వారా వృద్ధాశ్రమాన్ని స్థాపించడం జరిగిందన్నారు విపత్తులు, కరోనా సమయాలలో నెలలు తరబడి నిరంతరాయంగా అన్నదానాలు నిర్వహించడమే కాకుండా పలు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు తన తదనంతరం తన సేవలను కొనసాగించాలనే దృఢ సంకల్పంతో తనకు సంబంధించిన కోట్లాది రూపాయల విలువచేసే ఆస్తులను తనకు వారసులు లేకపోవడంతో తన పేరు మీద ఉన్న ట్రస్ట్ కు రాసిచ్చి నిర్వహణ బాధ్యతలు కూడా తన కుటుంబ సభ్యులకు సంబంధం లేకుండా ట్రస్ట్ కి అప్పజెప్పడం జరిగిందన్నారు దీనికి సంబంధించిన బాధ్యతలను ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో ట్రస్ట్ కార్యదర్శి అయిన సురే మదన్ మోహన్ రెడ్డికి అప్పజెప్పడం జరిగిందన్నారు ఇది ఒక గొప్ప సంఘటన అని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి సూరే మదన్ మోహన్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు వింత కృష్ణారెడ్డి, మాధవ రెడ్డి, పాలవల్లి పద్మనాభివృద్ధి, మాలకొండ రెడ్డి ఒరుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## 10 నుంచి అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు



**కోవూరు,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలని కోవూరు సీడీపీవో టి. శారద అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ కోవూరు ప్రాజెక్టు పరిధిలోని కొడవలూరు, విడవలూరు మండలాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 10వ తేది కావలి ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. అదేవిధంగా కోవూరు, బుచ్చి, ఇందుకూరుపేట మండలాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 12వ తేది ఉదయం 10 గంటలకు నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో హాజరు కావాలన్నారు.

## విధేయునికి తగిన గుర్తింపు



**నెల్లూరు, సెప్టెంబర్4 ,ప్రభాతవార్త – వైద్యం** ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్గా సిటీ నియోజకవర్గానికి చెందిన కపిర శ్రీనివాసులు నియామకం. కపిర శ్రీనివాసులు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న బీసీలు. రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్‌లకు డైరక్టర్లను నియమించిన ప్రభుత్వం. జిల్లాకు చెందిన ఆరుమందికి అవకాశం










## ఎరువుల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం తగదు





**కోవూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** రైతులకు సంబంధించి యూరియా పంపిణీ విషయంలో ఎరువుల డీలర్లు పారదర్శకత పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఐదు మండలాలకు సంబంధించిన ఎరువుల డీలర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ పరిధిలో రైతులు వ్యవసాయం సాగు చేస్తున్నారో ఆ పరిధిలోని డీలర్ల దగ్గర మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేసుకోవాలన్నారు. డీలర్లు యూరియా పంపిణీ విషయంలో సంబంధిత ఏవోలకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలన్నారు. ఏ రోజు స్టాక్ వివరాలు ఆ రోజే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఎంతమేర స్టాక్ ఉందనే వివరాలను తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్‌తో పాటు స్టాక్ బోర్డులో కూఆ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సీజన్‌కు సంబంధించి ఎంతమేర యూరియా వచ్చింది.. ఎంతమేర సరఫరా చేశాం అనే విషయం కూడా తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. యూరియా స్టాక్ రాగానే సంబంధిత మండల ఏవోకు డీలర్లు సమాచారం ఇవ్వాలన్నారు. గోదాముల్లో కూడా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. రైతుకు సంబంధించి విస్తీర్ణం ఆధారంగానే యూరియా పంపిణీ జరగాలన్నారు. రైతుకు సంబంధించి ఎటువంటి ఆధారం లేకుండా మూరియా ఇవ్వవద్దని ఈ సందర్భంగా ఆమె డీలర్లకు తెలిపారు. రానున్న సంవత్సరానికి సంబంధించి ప్రణాళికలు కూడా యూరియా విషయంలో రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల మండల వ్యవసాయాధికారులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం

### - డిఆర్డిఏ పిడి నాగరాజ కుమారి




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** నెల్లూరు డి.ఆర్.డి.ఎ సమావేశ మాదిరంలో నెల్లూరు జిల్లాలోని 15 మండలాలకు, మొదటి విడతగా సెర్ప్ ఎన్ ఆర్ ఎల్ ఎం ఆదేశాలు మేరకు 120 సి ఆర్ పీలకు ఆర్థిక అక్షరాస్యత పై ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజ కుమారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్ష్యరాస్యత పై పలు అంశాల పై అవగాహన కల్పించడం జరిగింది. పార్థనంగా అవసరాల మేరకు అర్థిక ప్రణాళిక తయారు చేసుకోవడం,తెలివిగా ఖర్చు చేయడం, తెలివిగా పొదుపు చేయడం, పరిపక్వ ఋణం తీసుకోవడం భీమా పెన్షన్ల అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాసయ్య, రవిచంద్ర, పి. వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యంపీడీఓ కార్యలయాన్ని తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సిఇఓ



**రాపూరు, సెప్టంబరు4ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని మండల ప్రజా పరిషత్ కార్యలయాన్ని గురువారం నెల్లూరు జిల్లా పరిషత్ సిఇఓ జె. మోహన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యలయంలో సిబ్బందికి సంబందించిన హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం కార్యలయంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదారణ తనిఖీలలో బాగంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యలయాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రాపూరు కార్యలయానికి సంబందించి రికార్డుల నిర్వహణ బాగున్నప్పటికి రికార్డులు ఎప్పటికప్పుడు సక్రమంగా పూర్తి చేయాల్సిన అవసరం వుందని తెలిపారు. ఈయన వెంట యంపీడీఓ కార్యలయం పరిపాలనాధికారి దశరథరామి రెడ్డి, సినియర్ సహాయకుడు పి.చంద్రశేఖర్, సిబ్బంది కరుణాకర్ తదితరులున్నారు.

## కసుమూరు దర్గా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే



**వెంకటాచలం, సెప్టెంబర్ 4,ప్రభాత వార్త:** వెంకటాచలం మండలం కసుమూరులో శ్రీ మస్తానయ్య దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన సందర్భంగా వెల్లడించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్.దర్గా ప్రాంగణాన్ని కలిసి పరిశీలించి భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై ఆరా తీసిన ఇద్దరు నాయకులు వక్ఫ్ బోర్డు ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా కసుమూరుకు విచ్చేసిన అబ్దుల్ అజీజ్ కు ఆత్మీయ స్వాగతం పలికిన టీడీపీ నేతలు, ముస్లిం సోదరులు.కసుమూరులోని మస్తానయ్య దర్గా మతసామరస్యానికి ప్రతీక.కులమతాలకు అతీతంగా దేశ నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు దేశంలోనే పేరుగాంచిన దర్గా మన సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండటం మనందరి అదృష్టం కసుమూరులోని కళ్యాణ మండపాన్ని పునర్నిర్మించి సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు పలు హామీలు ఇచ్చిన అజీజ్ భాయ్ కు ధన్యవాదములు భక్తులకు వసతికల్పించేందుకు గదుల నిర్మాణం చేపడతామన్నారు మహిళల కోసం ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు కసుమూరు దర్గాలో అవసరమైన అన్ని పనులు చేపట్టి భక్తులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తాం త్వరలోనే నిత్యాన్నదానం ప్రారంభించబోతున్నాం.రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో 26 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాం..అందులో ఒకటి కసుమూరులో పెడతాం,ఏఐ, కంప్యూటర్, టాలీ వంటి డిజిటల్ స్కిల్స్ తో పాటు సంప్రదాయ స్కిల్స్ ను మహిళల్లో పెంపొందించే ప్రయత్నం చేస్తున్నాం రాష్ట్రంలోనే మొట్టమొదటిగా 100 మంది మహిళల కోసం సర్వేపల్లి నియోజకవర్గంలోని కసుమూరులో ప్రారంభించబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.ఏఎస్ పేట దర్గాతో పాటు నెల్లూరు బారాషహీద్ దర్గాల్లో భక్తులకు అవసరమైన అన్ని వసతులు కల్పించడంతో పాటు నెల్లూరులో నాలుగు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లల బాధ్యత నేను తీసుకుంటా ఎమ్మెల్యే



**వింజమూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** చిన్న వయసులో అంగవైకల్యం కలిగి ఉన్న విద్యార్థుల ప్రత్యేక అవసరాలు తాను బాధ్యతగా తీసుకొని వారి అవసరాలు తీరుస్తానని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వింజమూరు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణ నిర్ధారణ శిబిర కార్యక్రమం గురువారం విద్యాశాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో 8 మండలాల్లో ప్రత్యేక అవసరాలు అవసరమైన విద్యార్థుల భవితకు తాను తోడుంటానని వారిని పవిద్యావంతులను చేసే బాధ్యతను తీసుకుంటానని ఇందుకు ప్రభుత్వం తరుపున అందాల్సిన సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 352 మందికి పైగా ప్రత్యేక అవసరాలు అవసరమైన విద్యార్థులు ఉన్నట్లు వారందరిని ఈ వేదిక వద్దకు తీసుకురావడం వారికి నిర్ధారణ పరీక్షలు చేయించిన విద్యాశాఖ జాయింట్ డైరక్టర్ మువ్వా రామలింగంకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రతి మండల కేంద్రంలో విద్యా వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే భవిత కేంద్రానికి వచ్చే విద్యార్థులకు వారి అటెండర్‌లకు ప్రభుత్వం ప్రతి ఏడాది ఆర్థిక సాయం పలు రకాలుగా అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక అవసరాల విద్యార్థుల తల్లిదండ్రుల వారి విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచి వారిని విద్యా వంతులను చేస్తే వారి జీవనాన్ని కొనసాగించేందుకు చదువు ఎంతగానో ఉపయోగపడుతుందని పిల్లలు తల్లిదండ్రులకు భారం కాకుండా ఉంటారన్నారు. కాబట్టి ప్రతి ప్రత్యేక అవసరమైన విద్యార్థి తల్లిదండ్రులు శ్రద్ధగా ప్రభుత్వం అందించే సౌకర్యాలతో వారిని విద్యావంతులను చేయాలని కోరారు. వీరికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఇచ్చిన భరోసాతో వారి తల్లిదండ్రులు విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల శాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారి పోలుబోయిన రమేష్, స్థానిక ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మాలకొండయ్య, మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు జడ్పీటీసీ సభ్యులు ఆనంగి రమణయ్య, సర్పంచ్ నల్లగొండ సృజన, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, గణపం సుదర్శన్ రెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, మంచాల శ్రీనివాసులు నాయుడు, ఆరికొండ శ్రీనివాసులు, ఏగినేని నాగేశ్వరరావు, సొసైటీ డైరక్టర్ గని శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, చేబ్రోలు వసంతరావు, డేగా మధు యాదవ్, జనసేన మండల అధ్యక్షులు బందారు సత్యనారాయణ, తిరుపతి ఆచారి, కూటమి నాయకులు విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక అవసరాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల



**కోవూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** కోవూరు మండలానికి సంబంధించి పది పంచాయతీలకు గానూ 15వ ఆర్థిక సంఘం రెండవ ఫేస్ నిధులు 1.63, 94,500 రూపాయలు నిధులు విడుదలైనట్లు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలానికి సంబంధించి 47 లక్షలు నిధులు విడుదల అయ్యాయన్నారు. ఈ మంజూరైన నిధులు 60 శాతం, మంచినీటికి, పారిశుధ్యానికి వాడుకోవాలని, మిగిలిన 40 శాతం రోడ్లు, సైడు కాలువలు, భవన నిర్మాణాలకు ఉపయోగించుకోవాలన్నారు.

## ఉత్సాహంగా గురుపూజోత్సవ వేడుకలు



**కోవూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్ మాట్లాడుతూ గురువులకు ప్రాచీణ కాలం నుంచి మంచి గుర్తింపు ఉందన్నారు. విద్యార్థుల భావి జీవితానికి పునాదులు వేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారుసమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువే కీలకమని అటువంటి చదువుకు మూలమైన గురువులను ఎవ్వరూ జీవితంలో మర్చిపోరాదన్నారు. దైవం కంటే ముందు గురువుకే ప్రధాన స్థానం అని అటువంటి గురువులు పూజ్యనీయులని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వై. అనిత, హెడ్ మాస్టర్ కోటయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి అంతకుముందు భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. కోటయ్య, ఇన్‌చార్జ్ బాలు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, కళ్యాణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సర్వేపల్లిలో మరో సారి భారీగా ముఖ్యమంత్రి సహాయనిధి సాయం



**నెల్లూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త – వైద్యం** కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు379 మదికి రూ.4 కోట్ల సాయం అందించాం. వైసీపీ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయనిధి అనే పదాన్ని ప్రజలు మరిచిపోయారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ తీరుతో డబ్బులు రాక విసుగెత్తిపోయిన కిమ్స్ అపోలో వంటి ఆసుపత్రుల వారు ఆరోగ్యశ్రీ కింద సేవలందించలేమనే పరిస్థితికి వచ్చారు. ఫలితంగా ప్రజలు అప్పులు చేసి మరీ ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. ఆ బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధి పెడితే సీఎం చంద్రబాబునాయుడు ఉదారంగా సాయం అందిస్తున్నారు. ఒక్కో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల సాయం అందుతోంది.

**షేక్ అబ్దుల్ అజీజ్ కామెంట్స్:** సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున బకాయిలు పెట్టడంతో ఆరోగ్యశ్రీ పథకం నుంచి చాలా ఆసుపత్రులు వైదొలిగాయి. చెన్నైలోని అడయార్ కేన్సర్ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లినా ఏపీ ప్రభుత్వం బకాయిలు కట్టదనే పరిస్థితి తెచ్చారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఆరోగ్య శ్రీ పథకంపై బాధ్యత చూపకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. ప్రభుత్వం నుంచి ప్రజలకు సాయం అందించడంలో సోమిరెడ్డి ముందుంటారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో రూ.4కోట్లు సీఎంఆర్ఎఫ్ కింద తేవడం అంటే చిన్న విషయం కాదు. ప్రాణాలను కాపాడుకునేందుకు ఆస్తులు, బంగారు నగలు తాకట్టుపెట్టడంతో పాటు వడ్డీలకు అప్పులు తెచ్చిన వారికి ఈ ఆర్థిక సాయం పెద్ద ఊరట. ఇటువంటి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి, నాయకులకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి.

## అన్నారెడ్డిపాలెంలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన



**సంగం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం కింద 70 లక్షల వ్యయంతో 65 వేల లీటర్ల సామర్థ్యంగల వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ ట్యాంకు నిర్మాణం దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరు కాబడిందని తెలుగుదేశం నాయకులు మెట్టు విజయకృష్ణారెడ్డి తెలిపారు. ఈట్యాంకు 65 వేల లీటర్ల సామర్థ్యం అని తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షురాలు కొల్లు రాధమ్మ, గ్రామ అధ్యక్షులు మావిళ్ళ చంద్ర, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చింతల నానీతేజా, మండల రైతు ప్రధాన కార్యదర్శి చవ్వల రమేష్ , టీఎన్‌టియూసి మండల ఉపాధ్యాక్షులు రొండ్ల రాజేష్, గ్రామ కోశాధికారి బైనబోయిన సతీష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరిన నాగమాంబాపురం వైసిపి నాయకులు



**బుచ్చి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రూరల్ మండలం నాగమాంబాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పలువురు గ్రామ పార్టీ అధ్యక్షులు బంటేరు గిరిధర్‌యాదవ్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు పార్టీలో చేరిన కొత్త నాయకులు,పాతనాయకులు కలిసి పరస్పర సమన్వయంతో కలిసి పనిచేసుకోవాలని సూచించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతు వేమిరెడ్డి దంపతుల నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా టిడిపి సీనియర్ నాయకులు బీదా గిరిదర్, నాగమాంబాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బంటేరు గిరియాదవ్, సీనియర్ నాయకులు,జొన్నవాడ దేవస్థానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కోడూరు కమలాకర్‌రెడ్డి, బత్తల హరికృష్ణా,మోర్ల మురళీ తదితరులున్నారు.

## అద్దె షాపుల ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓనందన్ స్థానిక మద్రాస్ బస్టాండ్ ప్రకాశం పంతులు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, చేపల మార్కెట్ సమీపంలోని షాపింగ్ కాంప్లెక్స్, జలపుష్ప భవన్, సౌదాగర్ షాపింగ్ కాంప్లెక్స్ లలోని అద్దె షాపులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అద్దె షాపులను వేలం దారులు నిర్వహిస్తున్నారా లేక సబ్ లీజుకు ఇచ్చి నిర్వహిస్తున్నారా అని షాపుల నిర్వాహకులను వాకబు చేశారు. షాపుల అద్దె బకాయిలు క్రమం తప్పకుండా నగర పాలక సంస్థకు చెల్లించాలని, బకాయిలు ఉంటే ఉపేక్షించబోమని షాపు నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ అధి కారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైను కాలువ నిర్మాణం పనులను పర్యవేక్షణ కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక వాకర్స్ రోడ్డు పుట్టా ఎస్టేట్ ప్రాంతంలో నూతనంగా జరుగుతున్న డ్రైను కాలువ నిర్మాణం పనులను పర్యవేక్షించారు. నిర్మాణ పనులను నిర్దేశించిన సమయం లోపు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. జోనల్ ఆఫీసర్ ప్రవీణ్, శానిటరీ సూపర్వైజర్ షరీఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరక్టర్గా షేక్.సల్మాషిరిన్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కృతజ్ఞతలు



**చేజర్ల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ బాబు ,రాష్ట్ర దేవాదాయ,ధర్మాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిల కృషి వల్ల తనకు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరక్టర్ పదవి వచ్చిందిన షేక్. సల్మాషిరిన్ తెలిపారు.నిత్యం వారి నమ్మకాన్ని కొనసాగిస్తు మైనార్టీల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వారికి కృతజ్ఞతలు తెలిపారు. తనను రాష్ట్ర మైనార్టీస్ కార్పోరేషన్ డైరక్టర్గా నియమించడం పట్ల మా జీవితాంతం మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. ఆత్మకూరు నియోజకరగ్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు గిరినాయుడుతోపాటు పలువురు జిల్లా,మండల తెలుగు దేశం పార్టీ నాయకులు కూడా తమకు అండగా నిలిచారని సహకించిన వారందరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## నోమేష్‌కు కలెక్టర్ అభినందలు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** నెల్లూరులో నోమేష్ అనే బాలుడు తన ప్రతిభను చాటుకున్నాడు. ఎయిమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, బివి నగర్‌లో 7వ తరగతి చదువుతున్న నోమేష్ క్యూబ్స్ మార్చ దంలో తన సత్తా చూపించాడు. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సమ క్షంలో 13 నిమిషాల 8 సెకండ్లలో 16 క్యూబ్ లను పూర్తిచేయడమే కా కుండా క్యూబ్‌లపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను అమర్చి కలెక్టర్ ఆనంద్‌కు అందజేశాడు. తన ప్రతిభను కనబరిచిన నోమేష్‌ను కలెక్టర్ ఆనంద్ అభినందించారు.